TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 6 23- 3 - 2024 శనివారం పేజీలు : 6 వెల.4/-

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరువయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# సర్కారుకు రిలీఫ్!

## కలిసొచ్చిన ఎన్నికల కోడ్

- ఆదాయం 8 పాళ్లు.. వ్యయం 5 పాళ్లు
- క్రమ క్రమంగా పెరుగుతున్న ఆదాయం
- ఈ మధ్య కాలంలో పెరిగిన రాష్ట్ర రాబడులు
- రెండు నెలల్లో అదనంగా ₹8 వేల కోట్ల ఆదాయం
- ఆరు గ్యారెంటీల అమలుతో ₹ 5 వేల కోట్ల మేర వ్యయం
- రైతు రుణ మాఫీ కొద్దికాలం వాయిదా పడే చాన్స్
- ఎన్నికలు ముగిసేదాకా కొంత ఉపశమనం

కొత్తగా ప్రభుత్వం ఎటువంటి పథకాల వ్యయాలకు మదన పడాల్సిన అవసరం, ఆదుర్దా తప్పింది. ముగుస్తున్న ఆర్థిక ఏడాది రాబడులు కొంత కుదుటపడుతుంటే.. ఖర్చులకు కాస్తంత వెసులుబాటు కలిసిసొస్తోంది. గడచిన రెండు నెలల్లో రాబడి అదనంగా ₹ 8 వేల కోట్లు సమకూరగా, హామీల పేరుతో అయిన ఖర్చు అదనంగా ₹ 5 వేల కోట్లకే చేరింది. దీంతో సర్కార్ ఆదాయ, వ్యయాలు అదుపులోనే ఉండి మిగులుకు చేరింది.క్రమంగా పెరుగుతున్న ఆదాయం రెండు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో, సంస్కరణలతో రాష్ట్ర పన్నుల ఆదాయం క్రమంగా పెరుగుతోంది. అదే సమయంలో ఆరు గ్యారెంటీలు మొదలుకొని అనేక వ్యయాలు ఖజానాకు కష్టంగా మారాయి. గత అప్పులకు తోడు ఇతర వ్యయాలతో సతమతమవుతున్న ప్రభుత్వానికి ఎన్నికల కోడ్ కలిసి వచ్చిందనే చెప్పాలి. ఎక్కడా ఎటువంటి కొత్త పథకాలకు మరిన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా ఎన్నికల కోడ్ సమయం కాస్త రిలీఫ్ ఇవ్వనుంది. అయితే.. ఉద్యోగ నియామకాలు, గతంలోనే ప్రకటించిన గ్యారెంటీలు, ఇతర ఆర్థిక భారాలను ఎన్నికల కోడ్‌లో కూడా కంటిన్యూ చేయాల్సిందే. సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగులకు వేతనాలు, వడ్డీ, అప్పుల చెల్లింపులు, పింఛన్లు తదితరాలకు సరిపోగా గడచిన రెండు నెలలుగా మిగులు ఆదాయం వస్తోంది.

### ఆర్థిక పురోగతిలో తెలంగాణ..

కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అద్భుత పురోగతితోపాటు వాస్తవిక వ్యయాల ప్రాతిపదికగా ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో నిధులలేమి, పథకాలకు ఖజానాలో ఇబ్బందులు ఉన్నాయన్న వాదనలు అసంబద్ధమైనవేనని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. రికార్డులను తిరగరాస్తూ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్లలో కొత్త పంథాలో తెలంగాణ దూసుకుపోతోంది. ప్రజలకు భారం లేకుండా ఖజానాను మరింత పరిపుష్టం చేసుకుంటూ ముందుకు సాగుతోంది.

### ఆరు గ్యారెంటీలే కీలకం..

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో ఆరు గ్యారెంటీలు కీలక పాత్ర పోషించాయి. అయితే.. ఇప్పుడు ఆ హామీలు నెరవేర్చడంలో ఇబ్బందులు తప్పకపోవచ్చనే అభిప్రాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పటాపంచలు చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే కొన్ని హామీలను ఆచరణలోకి తేగా, భవిష్యత్‌లో మరికొన్ని నెరవేర్చగలిగేవి ఉన్నాయి. మరికొన్ని తక్షణమే నెరవేర్చాల్సిన పరిస్థితి ఉంది.

### ఆదాయం పెంచుకునే ఆలోచనలు..

గడచిన డిసెంబర్, జనవరి నెలల్లో రూ.28,425 కోట్ల రాబడి సమకూరింది. అంటే గత ప్రభుత్వంలో సగటున నెలకు రూ.10 వేల కోట్లకు ఆదాయం మించకుండా ఉండేది. ఇందులో అనేక అవకతవకల నేపథ్యంలో రాష్ట్ర ఖజానాపై పెను భారం పడేది. తద్వారా ఏడాదికి ఆశించిన లక్ష్యంలో భారీగా కోతలు పెరగడం ఆనవాయితీగా వచ్చేంది. అయితే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంస్కరణలు, ఆదాయాలను పెంచుకునే మార్గాలను పరిశీలించి అమలు చేసింది. రాబడుల లీకేజీలను కట్టడి చేసింది. దీంతో ఈ రెండు నెలల్లోనే రూ.8 వేల కోట్ల అదనపు ఆదాయం సమకూరింది. అయినప్పటికీ ఖర్చులు కూడా అంతే మొత్తంలో పెరుగుతున్నాయి. అయినా.. దీటుగా నెట్టుకొస్తున్న రేవంత్ ప్రభుత్వానికి ఎన్నికల కోడ్ కలిసొచ్చింది. జూన్ వరకు కొన్ని వ్యయాలు తప్పనున్నాయి. దీంతో రాబడి వ్యయాలు అంచనాల మేరకే చేరి ప్రభుత్వానికి కొంత ఉపశమనంగా మారనున్నాయి.

### రైతు రుణమాఫీ ప్రస్తుతం వాయిదా..

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళలకు నెలవారీ ఆర్థికసాయం, రైతు భరోసా కింద ఎకరాకు రూ.16 వేలు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇప్పటికే ఉన్న పథకాలతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ఏటా రూ.1.2 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం మాత్రమే ఏటా రూ.68,652 కోట్లు అవసరమని గుర్తించి బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. అదేవిధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ కోసం రూ.20 వేల కోట్లు అవసరం. ఇప్పుడివి కొంత కాలం వాయిదా పడ్డాయి. దీంతో ప్రభుత్వానికి ఊపిరి పీల్చుకునే సమయయం దొరికింది.

# అరెస్ట్ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు కెసిఆర్

హైదరాబాద్ : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అని బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో బీజేపీ వ్యవహరిస్తోంది. మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ ఘటనలే నిదర్శనం అని కేసీఆర్ పేర్కొన్నారు.ఈడీ, సీబీఐ, ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని కేసీఆర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు.

# పిఠాపురం నుంచే జనసేన ఎన్నికల ప్రచారం..

దేశవ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ అయ్యింది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో.. ఆయా పార్టీలు ఇప్పటి నుంచే కసరత్తులు ప్రారంభించాయి. ఇందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తన ఎన్నికల ప్రచారాన్ని పిఠాపురం నుంచి ప్రారంభిస్తారని జనసేన పార్టీ ప్రకటించింది.వారాహి వాహనం నుంచి ప్రచారం ప్రారంభిస్తారని, 3 రోజుల పాటు ఆ నియోజకవర్గంలోనే బస చేస్తారని తెలిపింది. కాగా, జనసేన పోటీ చేసే సీటు కావడంతో వైసీపీ అనేక ప్లాన్స్ వేస్తోందని, అప్రమత్తంగా ఉండాలని శ్రేణులకు పవన్ దిశానిర్దేశం చేసినట్లు జనసేన వెల్లడించింది.

# పెండ్లి పైసలకూ లెక్క చూపాలే!

## తెలంగాణ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్

**ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లే ప్రతి ఒక్క రూపాయి ఆధారాలు, పత్రాలను చూపించాల్సిందేనని చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ (సీఈవో) వికాస్‌రాజ్ స్పష్టంచేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్నారు. వేసవిలో పెళ్లిళ్లు ఉన్నాయని, పెళ్లి కొనుగోళ్లు జరిపేవాళ్లు నగదుకు సంబంధించిన ఆధారాలు, పత్రాలను వెంట తీసుకెళ్లాలని సూచించారు. పెళ్లిళ్లకు ప్రత్యేకంగా ఎన్నికల కోడ్‌ను సడలించే అవకాశం లేదన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వికాస్‌రాజ్ పలు వివరాలు వెల్లడించారు.**

### పెండ్లి బట్టలు, బంగారం కొనుగోళ్లకు డబ్బులు ఎలా తీసుకెళ్లాలి?

ఎన్నికల కోడ్ నేపథ్యంలో నగదుతో వెళ్లేటప్పుడు ప్రతిఒక్కరూ తగిన ఆధారాలను, పత్రాలను వెంట తీసుకెళ్లాలని ఎన్నికల సంఘం చెబుతోంది. ఎన్నికలకు సంబంధం లేని డబ్బులు అయితే జిల్లా స్థాయిలోని గ్రీవెన్స్ సెల్స్ యాక్టివేట్ అయ్యాయి. ఆ కమీటీల దగ్గర ఆధారాలు చూపితే ఆ డబ్బులను తిరిగి ఇస్తారు. పెళ్లిళ్లు, ఫంక్షన్లు, దుస్తులు, బంగారం కొనుగోళ్లు వంటి డబ్బులకు ఆధారాలను తీసుకెళ్లాలి. కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు కోడ్ ఉంటుంది. కోడ్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సిందే. వేసవి దృష్ట్యా పోలింగ్ సమయాన్ని పొడిగించే అవకాశం లేదు. గతంలో ఎన్నడూ పోలింగ్ సమయాన్ని పెంచలేదు. ఈ సారి కూడా పెంచం. అని సీఈవో వికాస్‌రాజ్ అన్నారు.

### ఎన్ని రకాల మెటీరియల్స్ అవసరం?

ఎన్నికల నిర్వహణకు 190 రకాల మెటీరియల్స్ అవసరం ఉంటుంది. అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడానికి కేంద్ర ఎన్నికల సంఘం 27 రకాలసాఫ్ట్‌వేర్లను రూ పొందించింది. వీటన్నంటిని ఉపయోగించి ఎన్నికల నిర్వహణ మరింత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఉండే విధంగా చేస్తున్నాం. కేవీసీ, ఓటర్ టర్న్ అవుట్ , ఎక్‌పెండిచర్ యాప్ ,సువిధ పోర్స ల్ ఇలా అనేక రకాలుగా ఐటీని వినియోగిస్తున్నాం అన్నారు.

### బందోబస్తులో ఎంతమంది..

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి రాష్ట్రానికి ఇప్పటికే 40 కంపెనీల కేంద్ర బలగాలు వచ్చాయి. మరో 100కు పైగా కేంద్ర బలగాలు రాష్ట్రానికి వస్తాయి. వీరితోపాటు కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశాల నుంచి రాష్ట్రానికి పోలీసులు వస్తారు. రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. అసెం బ్లీ ఎన్నికల్లో ప్రశాంతంగా, ఒక్క పోలింగ్ కేం ద్రంలో కూడా రిపోలింగ్ లేకుండా నిర్వహించాం. అదే విధంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం అని వికాస్‌రాజ్ వెల్లడించారు.

### కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో తనిఖీలు చేపడుతున్నారా?

ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా తనిఖీలు చేపట్టాం. రాజకీయ కార్యకలాపాలు పెరిగితే తనిఖీలను పెంచుతాం.ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు తనికీలు చేస్తాయి.చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాం.వాటిలో సీసీ కెమెరాలను పెట్టాం. వీటన్నంటిని పర్యవేక్షించడానికి కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం. రాజకీయ పార్టీలు ఇచ్చే ప్రకటనలకు తప్పనిసరిగా ఎంసీఎంసీ ఆమోదం తీసుకోవాల్సిందే. ఈ పేపర్, డిజిటల్ మీడియాలో ప్రచురించే, ప్రచారం, ప్రసారం చేసే వాటికైనా అనుమతి తీసుకోవాల్సిందే. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నమోదు అయినా ఎంసీఎంసీ కేసులు కొనసాగుతున్నాయి. వాటిపై విచారణ కొనసాగుతున్నాయి.

### ఎన్నికల్లో అక్రమాలు జరిగితే ఎవరికి ఎలా ఫిర్యాదు చేయాలి?

ఎన్నికల్లో జరిగే అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై 1950, సీ విజిల్ యాప్‌ల ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. వారి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తాం. ప్రజలు బాధ్యతగా అక్రమాలు, మద్యం, డబ్బు పంపిణీపై ఫిర్యాదు చేయవచ్చు. అనుమతి లేకుం డా మీటింగ్‌లు, ర్యాలీలు చేసినా ఫిర్యా దు చేయవచ్చు. ఎన్నికలకు పరిశీలకు లు నామినేషన్ల చివరి రోజున రాష్ట్రానికి వస్తారు. ఎంత మందిని నియమించారనేది త్వరలో సమాచారమిస్తారని సీఈవో వికాస్‌రాజ్ అన్నారు.

# కోసి నదిపై కూలిన వంతెన

- ఒకరి మృతి.. 30 మందికి గాయాలు
- నిర్మాణంలో ఉండగానే కూలిన రెండు పిల్లర్స్

బీహార్‌లోని సుపాల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. దీంతో ఒకరు మృతిచెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సుపాల్ జిల్లాలోని మరీచా సమీపంలో భేజా, బకౌర్ మధ్య కోసీ నదిపై భారీ వంతెనను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు బ్రిడ్జిలోని ఒక భాగం ఒక్కసారిగా కూలిపోయింది. శిథిలాల కింద 30 మందికి పైగా కార్మికులు చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారని.. మరో 30 మంది గాయపడ్డారని పోలీసు అధికారి తెలిపారు. క్షతగాత్రులను చికిత్స కోసం సమీప హాస్పిటల్‌కు తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రూ.1700 కోట్ల వ్యయంతో నిర్మాణం

కోసి నదిపై భగల్‌పూర్, ఖగారియా జిల్లాలను కలిపేలా రూ.1700 కోట్లకుపైగా అంచనా వ్యయంతో ఈ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. దీని నిర్మాణానికి సీఎం నితీశ్ కుమార్ 2014లో శంకుస్థాపన చేశారు. 2019లో పనులు పూర్తవ్వాల్సి ఉన్నప్పటికీ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

# దేశంలో సుస్థిర పాలన కేవలం బీజేపీ పార్టీతోనే సాధ్యం

- మరోసారి మోదీ సర్కార్
- భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఇంటింటి ప్రచారం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విజయం కోసం శుక్రవారం జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల, నర్మేట్ట మరియు బచ్చన్నపేట మండలాలలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో సుస్థిర పాలన కేవలం బీజేపీ పార్టీ తోనే సాధ్యం అని,మరోమారు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మోడీని ప్రధానిని చేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్దంగా ఉండాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీని బొందపెట్టి,కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఇచ్చిన హామీలు గాలికి వదిలిపెట్టి,కేసిఆర్ కుటుంబ అవినీతి గురించి వదిలి ఇద్దరూ ములాఖాత్ రాజకీయం చేస్తున్నరన్నారు.కాబట్టి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ 17 కి 17 సీట్లు గెలిపించండి అని అన్నారు.జనగామ నియోజకవర్గంలో నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారని,అప్పులు తెచ్చి సాగు చెస్తే పంటలు ఎండిపోయిన రైతుల దుర్భర పరిస్థితి కి కారణం కాంగ్రెస్ నిర్లక్ష్య ధోరణి అని అన్నారు.భువనగిరి పార్లమెంట్ కి తను ఎంపీ గా ఉన్నప్పుడు జాతీయరహదారుల నిర్మాణం,బీబీనగర్ ఎయిమ్స్,యం.యం.టి.ఎస్ ట్రైన్ , కేంద్రీయవిద్యాలయం,హ్యాండ్లూమ్ క్లస్టర్ సెంటర్,ముద్రలోనులు 14-15 వ ఫైనాన్స్ ద్వారా గ్రామ పంచాయతీకి నిధులు,మిషన్ ఇంద్ర ధనుస్సు, స్వచ్ఛభారత్,ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి ఊరికి 80 శాతం సీసీ రోడ్లు వీధిలైట్లు,హైమాక్స్ లైట్లు,నీటి సౌకర్యం,వాటర్ ప్లాంట్లు మంజూరు,మొదలైనటువంటి సంక్షేమ పథకాలు అమలు చేశానన్నారు.కాబట్టి బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేసి మోడీని మరో సారి ప్రధానిని చేద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే వి ఎల్ ఎన్ రెడ్డి,సరికొండ విద్యాసాగర్ రెడ్డి,ఉడుగుల రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శిలు చౌడ రమేష్,శివరాజ్ యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి సుక్క అనిల్ కుమార్,గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాయి ఎల్లయ్య,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రామకోటి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు షాతేల్లి రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రాకెట్!
## విశాఖనే సెంటర్

- బ్రెజిల్ నుంచి విశాఖకు సప్లయ్
- ఆక్వా ముసుగులో కొత్తరకం దందా
- బయటపడ్డ మాఫియా యాక్టివిటీస్
- ఇన్ యాక్టివ్ డ్రై ఈస్టుతో ఈజీగా ట్రాన్స్‌పోర్టు
- అగ్రీ ప్రాడక్ట్ ముసుగులో ఇంటర్నేషనల్ స్మగ్లింగ్
- భారత్‌లో వెలుగులోకి వచ్చిన నయా డ్రగ్ దందా
- ఈ ఎత్తుగడలతో నివ్వెరపోతున్న ప్రపంచ దేశాలు
- ఏపీని తాకిన కొకైన్ దిగుమతి సెగ..
- పొలిటికల్ వార్‌లో కొత్త ఆయుధం

**అది ఏపీ ఆర్థిక రాజధాని.. కాబోయే ఎగ్జిక్యూటివ్ సెంటర్ కూడా.. అలాంటి గొప్ప పేరున్న ప్రాంతం ఇప్పుడు డ్రగ్స్ రాకెట్‌కు సెంటర్‌గా మారింది. విశాఖ రేవులో అకస్మాత్తుగా, గమ్మత్తుగా మాదక ద్రవ్యాల వాసన గుప్పుమంది. కేవలం ఇండియానే కాకుండా ప్రపంచ దేశాలు ఉలిక్కిపడే రీతిలో ఓ ఆక్వా కంపెనీ దిగుమతి చేసుకున్న 25 టన్నుల (25 వేల కిలోలు) డ్రై ఈస్ట్ అందరినీ నివ్వెరపరిచింది. ఈ డ్రై ఈస్ట్ మిళిత కొకైన్ విలువ ఎంత ఉంటుందో.. ఇంకా కేంద్ర దర్యాప్తు సంస్థ నిర్ధారించ లేదు. కానీ, లక్ష కోట్ల రూపాయల విలువ ఉంటుందని కొందరు.. కాదు కాదు.. రూ.50వేల కోట్లు ఉంటుందని ఇంకొందరు లెక్కలు కట్టేస్తున్నారు. కాగా, ఏపీ ఎన్నికల నేపథ్యం, అధికార, ప్రతిపక్షాల మధ్య ఈ కొకైన్ పోరాటం పీక్స్‌కి చేరింది. ఈ స్మగ్లింగ్ వ్యవహారంలో దోషులెవరు? ఈ అక్రమ రవాణా ఎప్పటి నుంచి జరుగుతోంది? ఇందులో కీలక పాత్రదారులెవరు? ఏ రాజకీయ పార్టీ ప్రమేయం ఉంది? ఇలాంటి సమాధానం దొరకని ప్రశ్నలు అనేకం ఉన్నాయి.. కాసేపు వాటన్నిటినీ పక్కన పెట్టి ఈ కథలోని ఆసక్తికర ఘట్టాలు ఏమున్నాయో పరిశీలిద్దాం.**

డ్రగ్స్ ..అదే మాదక ద్రవ్యాలు.. కొకైన్, హెరాయిన్ పేర్లు వినపడగానే.. సినీ సెలబ్రిటీస్ గుర్తుకు వస్తారు. తెలంగాణలో సినీ పరిశ్రమకు కేంద్రం కావటంతో.. మాదక ద్రవ్యాల వ్యాపారం జోరుగా సాగుతుంది. అయితే.. ప్రతి సారి డ్రగ్స్ ముఠా దొరకటంఆలస్యం..నైజీరియా పెడ్లర్స్‌ను పట్టుకుని పోలీసులు అరెస్టు చూపిస్తారు. సినీ హీరోలు, బంధువులు, రాజకీయ ప్రముఖుల బిడ్డలు, పోలీసుల ఉన్నతాధికారుల బంధువులు తెరమీదకు రావటం.. మీడియాలో కథలు కథలు మార్మోగటం ఇప్పటిదాకా తెలిసిందే. కానీ, ఇప్పుడు ఏపీ ఆర్థిక రాజధానిని కేంద్రంగా చేసుకుని చేస్తున్న నయా దాందా వెలుగులోకి వచ్చింది. తెలంగాణలో డ్రగ్స్ కలకలం రేపితే.. ఆంధ్రాలో డ్రగ్స్ దిగుమతి కేసులు కలవరం సృష్టిస్తున్నాయి. ఈ వ్యవహారం వెనుక రాజకీయ అండ ఉన్నదనే కథలు వినిపిస్తున్నాయి. కొన్నాళ్ల కిందట గుజరాత్‌లో ఓ షిప్‌లో ₹500 కోట్ల విలువ చేసే కొకైన్ దొరికింది. దాని విలువ రూ.25వేల కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇక.. గుజరాత్ ఓడరేవుకు, కాకినాడ రాజకీయ నాయకుడికి సంబంధం కూడా ప్రచారంలోకి వచ్చింది. తాజాగా ఏపీలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ ఆరోపణలు, పత్యారోపణలు జోరందుకున్నాయి. తాజాగా విశాఖపట్నంలో 25 టన్నుల కొకైన్ మిక్సిడ్ డ్రై ఈస్ట్ లభించడంతో ఇప్పుడు ఏపీ పేరు అంతర్జాతీయ స్థాయిలో మార్మోగిపోతోంది.

### ఈ డ్రై ఈస్ట్కు ఇంత పాపులారిటీ దేనికి?

డ్రై ఈస్ట్ పదార్థం అంటే నిజానికి ఓ వ్యర్థ పదార్థంలో ఉత్పత్తి. కుళ్లిన తియ్యని పండ్లు, ఆహార పదార్థాల నుంచి డ్రైఈస్ట్ తయారవుతుది. ఈ డ్రైఈస్ట్కి ఆంధ్రప్రదేశ్ ఆక్వా కంపెనీకి సంబంధం ఏమిటీ? యూరప్ కంట్రీల్లో మిగిలిన ఆహార పదార్థాలను ఉచితంగా ఇచ్చేస్తారు. ఈ పదార్థాల నుంచి డ్రైఈస్ట్ తయారు చేసిన కంపెనీలు చాలా చౌకగా విక్రయిస్తాయి. దీంతో ఐరోపా దేశాల నుంచి డ్రైఈస్టును భారతీయ కంపెనీలు దిగుమతి చేసుకుంటాయి. ఎందుకంటే... పశువుల మేతకు, చేపలు, రొయ్యల మేతకు డ్రైఈస్టును ఉపయోగిస్తారు. ఈ డ్రైఈస్టో ప్రొటీన్లు, సీ విటమిన్లు, భాస్వరం, అమినో ఆమ్లాలు ఉంటాయి. అంతే కాదు, డ్రైఈస్టును ఆల్కాహాల్ తయారీలోనూ వినియోగిస్తారు. అంటే బేవరేజెస్ కూడా డ్రైఈస్ట్ కోసం క్యూకడతాయన్న మాట.

### ఇంతకీ విశాఖలో దొరికిన డ్రైఈస్ట్ సంగతేంటీ?

బ్రెజిల్ నుంచి విశాఖపట్నం చేరుకున్న ఈ డ్రైఈస్ట్ ఏపీలో వినియోగం ఎక్కువ. సాధారణంగా ఆక్వా కల్చర్లో వినియోగం కావటంతో.. డ్రైఈస్ట్ దిగుమతిపై అంతగా నిఘా ఉండదు. వ్యవసాయ రంగంలో అనుబంధ పరిశ్రమలకు అవసరమైన ఉత్పత్తి కావటంతో దేశీయ నిఘా వ్యవస్థ పట్టించుకోలేదు. ఇంటర్ పోల్ నిఘాలో డ్రైఈస్ట్ ముసుగులో డ్రగ్స్ రవాణ కథ వెలుగు చూడటంతో యావత్ భారత దేశం కంగుతింది. నిన్న విశాఖలో ఇన్ యాక్టివ్ డ్రైఈస్టో కొకైన్ జాడ కనిపించగా... శుక్రవారం హైదరాబాద్‌లో సుమారు రూ. 9 కోట్ల విలువ చేసే కొకైన్ దొరికింది. ఈ కొకైన్ కూడా బ్రెజిల్ నుంచే డ్రైఈస్ట్ రూపంలో హైదరాబాద్‌కు చేరిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్ యాక్టివ్ డ్రైఈస్ట్ ను దిగుమతి చేసిన సంధ్యా ఎక్స్ పోర్టర్స్ చుట్టూ డ్రగ్స్ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రతినిధులను సీబీఐ ప్రశ్నించింది. ఇక దర్యాప్తును ముమ్మరం చేస్తోంది.

## పారిశ్రామికవాడలో
# డ్రగ్స్ కలకలం
### ఇంటర్‌పోల్ సమాచారం

- రంగంలోకి దిగిన అధికారులు
- పీఎస్ఎన్ మెడికేర్ పరిశ్రమలో సోదాలు
- తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ నిషేధిత డ్రగ్స్
- 9 కోట్ల విలువచేసే మెఫీడ్రిన్ స్వాధీనం
- పదేండ్లుగా సాగుతున్న వ్యాపారం
- సిగరెట్లలో పెట్టి అమ్ముతున్నట్టు గుర్తింపు

హైదరాబాద్
సంగారెడ్డి పరిధిలోని బొల్లారం పారిశ్రామిక వాడలో డ్రగ్స్ కలకలం చెలరేగింది. పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో శుక్రవారం ఇంటర్‌పోల్ సమాచారంతో అధికారులు దాడులు చేపట్టారు. బొల్లారం పారిశ్రామికవాడలోని పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 9 కోట్ల రూపాయల విలువచేసే 90 కిలోల మేపిడ్రీన్ డ్రగ్‌ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారుల పరిశీలనలో పది సంవత్సరాల నుంచి డ్రగ్ తయారు చేసి విదేశాలకు తరలిస్తున్నట్లుగా తేలింది. ఈ వ్యవహారానికి సూత్రధారి అయిన కస్తూరి రెడ్డి నల్లపొడి అనే వ్యక్తిని డ్రగ్ కంట్రోల్ అధికారులు అరెస్టు చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో ఈ డ్రగ్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. దీనిలో కొంతవరకు హైదరాబాద్ నగరంలో కూడా సప్లయ్ చేసినట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# రీ యూజబుల్ లాంచ్ వేహికల్

- ఇస్రో మరో ప్రయోగం సక్సెస్
- పునర్వినియోగ రాకెట్ ప్రయోగం
- మరో ఘనత సొంతం చేసుకున్న మన సైంటిస్టులు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ఘనత సాధించింది. ఇస్రో తయారు చేసిన 'రీయూజబుల్ లాంచ్ వెహికల్' ప్రయోగం శుక్రవారం సక్సెస్ సాధించింది. శుక్రవారం ఉదయం కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. గాల్లోకి ఎగిరిన అనంతరం ఈ రాకెట్ సురక్షితంగా రన్‌వేపై ల్యాండ్ అయ్యింది. ఆర్ఎల్వీ ప్రయోగం ద్వారా అంతరిక్ష యాత్రల ఖర్చు తగ్గడంతో పాటు లాంచింగ్ రాకెట్‌లను తిరిగి వాడుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. అలాగే దేశీయ సాంకేతిక సామర్థ్యాలను విస్తృతం చేసేందుకు ఆర్ఎల్వీ ఉపయోగపడనుంది. పునర్వినియోగ ప్రయోగ రాకెట్‌ల తయారీ భారత్ చరిత్రలో మరో మైలురాయి అని ఇస్రో పేర్కొంది.

**పుష్పక్ గా నామకరణం..**
రెక్కలతో తయారు చేసిన ఈ రాకెట్‌కు పుష్పక్ అని ఇస్రో నామకరణం చేసింది. ఐఏఎఫ్ కు చెందిన చినూక్ హెలికాప్టర్ లో తొలుత ఆర్ఎల్‌వీని 4.5 కిలో మీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి అక్కడి నుంచి వదిలిపెట్టారు. అనేక ఇబ్బందులు ఎదురైనా కూడా వాటన్నింటినీ అధిగమించి మరీ నిర్దేశిత మార్గంలో చక్కగా ఆర్ఎల్‌వీ ల్యాండ్ అయ్యింది. రన్‌వేపై చక్కగా ల్యాండ్ అయిన మీదట.. బ్రేక్ పారాచూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్ స్టీరింగ్ సిస్టమ్ సాయంతో స్వయంగా ఆగిపోయింది. ఈ మిషన్‌ను చేపట్టడంలో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ కు ఇస్రో ఇనర్షియల్ సిస్టమ్స్ యూనిట్, లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్ సహకరించాయి. అలాగే ఐఏఎఫ్, ఏడీఈ, ఏడీఆర్‌డీఈ, సీఈఎంఐఎల్ఏసీ తమ వంతు సహకారాన్ని అందించాయి. ప్రయోగం సక్సెస్ సాధించిన నేపథ్యంలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ శాస్త్రవేత్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. గత ఏడాది ఇస్రో ఆర్ఎల్‌వీ ఎల్ఈఎక్స్01ను పూర్తి చేసింది. ఎల్ఈఎక్స్01లో ఉపయోగించిన బాడీ, ఫ్లైట్ సిస్టమ్స్‌నే తాజా ప్రయోగంలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు వాడారు.

INDIA
RLV LEX 02

పుష్పక్ వచ్చేసింది

# ఆ బీచుల్లో రాళ్లు ఎత్తుకెళ్తే ఫైన్

న్యూయార్క్ దేశ ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. బీచ్‌లో ఎవరైనా రాళ్లు తీసుకెళ్తే భారీ జరిమానా విధించడానికి సిద్ధమైంది. న్యూయార్క్ లో అందమైన బీచులున్నాయి. కానరీ దీవుల్లోని లాంజారోట్, ఫ్యూర్టెవెంచురా సందర్శించే పర్యాటకులను బీచ్ ల నుంచి ఇసుక, రాళ్లను తీసుకెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. ఇలా చేస్తే 128 పౌండ్ల (రూ.13478) నుంచి 2,563 పౌండ్ల (రూ.2,69879) వరకు (2 లక్షల వరకు) భారీ జరిమానా విధించవచ్చని న్యూయార్క్ ప్రభుత్వం పేర్కొంది. బీచుల్లో రాళ్లతో పాటు ఇతర పదార్థాలను తీసుకెళ్లడం ద్వారా హానికరమైన ప్రభావం పడుతోంది. ప్రతి సంవత్సరం బీచ్ల నుండి సుమారు ఒక టన్నుల రాళ్లు, ఇసుకను కోల్పోతుందని అధికారులు గుర్తించారు. రాళ్లను తొలగించడం తీరప్రాంతాల సహజ సమతుల్యతను దెబ్బతీస్తుంది. వాటిని ప్రమాదంలోకి నెడుతుంది. పర్యాటకం కారణంగా కానరీ దీవులు ప్రమాదకర దశకు చేరుకుంటాయన్న ఆందోళనల మధ్య ఈ కఠినమైన రూల్స్ అమలవుతున్నాయి. పర్యాటకుల వినియోగం వనరులను దెబ్బతీస్తుందని కొందరు అధికారులు ఆరోపించడం ఈ రూల్స్ అమలవుతున్నాయి.

# మోడీ మరొకసారి ప్రధాని కావాలి



- **బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బుర్ర నరసయ్య గౌడ్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేటబిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లిమ్రా గార్డెన్ బచ్చన్నపేటమండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బుర్ర నరసయ్య గౌడ్ హాజరై మాట్లాడుతుఅందరు కలిసికట్టుగా పనిచేయాలని బిజెపి పార్టీలో పదవులు ఎవరికి శాశ్వతం కాదనిపదవులు లేని వారికి నేను గెలిచిన తర్వాత అవకాశాలు కల్పిస్తాననిప్రతి గ్రామంలో భూత్ అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇన్చార్జిలు కీలక పాత్ర పోషించాలని వారికి దిశా నిర్దేశం చేశారుఅనంతరంకొన్నే క్రాస్ రోడ్ నుండి బచ్చన్నపేట చౌరస్తావరికి ర్యాలీగా డబ్బు చప్పుల తోటి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారస్తులతో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చెబుతూ ప్రచారం నిర్వహించారుమోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఇకముందు కొనసాగాలంటే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ మోసపూరిత మాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని వాటిని నమ్మవద్దని ,లోక్సభ ఎన్నికలలో 400 సీట్లు గెలిచి దేశానికి మళ్ళీ మోదీ ప్రధాని కావడం ఖాయమని ,తాను ఎంపీగా ఉన్నప్పుడు తొమ్మిది వేల కోట్లు తెచ్చి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సద్ది సోమిరెడ్డి, గుండు శ్రీనివాస్. జూకంటి గణేష్, గద్దరాజు, ఇజ్జగిరి నారాయణ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# భారీ మెజారిటీతో గెలిపిద్దాం..

- **చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాజేందర్**

**మన సాక్షి గొంతుక మార్చి 22/చెన్నూర్:**

చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాజేందర్ మాట్లాడుతూ కాకా గారి మనవడు, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ గారి కొడుకు, గొప్ప వ్యాపార వేత్త, యూనివర్సిటీ సైన్స్ లో పట్టాపొందిన మంచి విద్యార్థి నాయకుడు,చాలా తక్కువ సమయంలో వ్యాపారంలో గొప్ప పదోన్నతి పొందిన వ్యాపారావేత్త, గ్రీన్ మొబిలిటికి బాటలేసి, ఆటం అనే ఎలక్ట్రిక్ బైక్ ని స్థాపించి, సొంతంగా ఎలక్ట్రిక్ బైక్ తయారీని వాహనాలకు ఆరు పేటెంట్ హక్కులను పొంది అయన యువతకు 500వందలకు పైగా ఉద్యోగాలను కల్పించి యువతకు అండగా నిలిచిన యువ నాయకులు .ప్రపంచంలోనే మొట్ట మొదటి సోలార్ రూఫ్ ఆవిష్కర్త... ఇలాంటి గొప్ప యూవ నాయకులు రాజకీయం లో లేనప్పుడే యువతకు ఐదు వందలకు పైగా ఉద్యగోలు ఇచ్చారంటే ఈ యూత్ ప్రజా నాయకుని మనం ఎంపీ అభ్యర్థి గా ఎన్నుకుంటే ప్రతి ఒక్క యువకునికి ఎంత అండగా ఉంటాడో ఆలోచన చేసుకోవాలని అన్నారు ప్రజలకు అండగా ఉంటూ నీటి సమస్యని పరిస్కరించాలని తన తండ్రి గారైన చెన్నూర్ శాసనసభ్యులు సభ్యులు వివేక్ తో నీటి సమస్యకు పరిస్కారం చేసి విశాఖ బోర్ వెల్ నుంచి బోర్లు వేసిన గొప్ప సహాయకులు మన వంశీ అన్న.. పేద ప్రజలకష్టాలలో నిరంతరం తోడుండే నాయకులు.. అధికారాంలో లేనప్పుడే ఇన్ని సేవాలాందిస్తే ఇలాంటి గొప్ప నాయకున్ని మనం ఎంపీ అభ్యర్థిగా ఎన్నుకుంటే నియోజకవర్గాల అభివృద్ధికి నిరంతరం శ్రేమించుతరానికి, యువతకీ అండగా ఉంటారని,మన యువ కెరటం పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ గారిని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని

చెన్నూర్ మండల యూత్ అధ్యక్షులు జాడి రాజేందర్ అన్నారు.

# భూమిని పేదలకు పంచాలి

- **వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్**
- **వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య**

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ శివారులో ఉన్నా 174 సర్వే నెంబర్ లో 8-16 గంటల భూమిని బిఆర్ఎస్ నాయకుడు తెలంగాణ హైకోర్టును తప్పు తోవ పట్టించి అట్టి భూమిపై స్టేటస్కో ఆర్డర్ తీసుకొచ్చి అట్టి భూమిని కబ్జా చేసిన భూకబ్జాదారులపై కేసు నమోదు చేసి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకటుఅన్నారు. శుక్రవారం రోజున మండలంలోని 174 సర్వే నెంబర్ లో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసుల స్థలాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బృందం పరిశీలించారు. బి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జాలు చేసి ఆక్రమించుకుంటే ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క కేసులు ఎత్తివేస్తామని చెప్తూనే గుడిసెలు వేసుకున్న పేదల పైన సిపిఎం నాయకులు పైన అక్రమ కేసులు పెట్టడం జైల్లోకి పంపడం, సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ 174 సర్వే నంబర్ పై ఉన్న స్టేటస్కోను రద్దు చేస్తూ జిల్లా రెవెన్యూ కోర్టు ఇచ్చిన ఇచ్చిన ఆర్డర్ కాపీని మండల తాసిల్దార్ జిల్లా కోర్టుకు అందించడంలో కాలయాపన చేయడం భూ కబ్జార్లకు పరోక్షంగా సపోర్ట్ చేయడమే అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్లస్థలాల సమస్య ఉండదు అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరాలుగా నివాసముంటున్న గుడిసె వాసులకు ఇవ్వడంలో ఎందుకు ఎడకని వెనకడుగు వేస్తుందని ప్రశ్నించారు. పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వానికి నయా పైసా కూడా ఖర్చు కాదన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేకుంటే పట్టాలకయ్యే పేపర్ ఖర్చులు సంతకం చేయడానికి సిరా ఖర్చులు మేము భరిస్తామని వారు అన్నారు. పేదల ప్రభుత్వాన్ని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు లేని వారికి ఇంటి స్థలాన్ని ఇచ్చి ఐదు లక్షల రూపాయల మంజూరు చేసి పేదల ప్రభుత్వం అని నిరూపించుకోవాలన్నారు.

ఇప్పటికైనా రాష్ట్రంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాములు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విజేందర్ ,మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి, భూ పోరాట కమిటీ కన్వీనర్ పర్వతము నరసింహులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు రామగల అశోక్ అన్నే బోయిన శ్రీను ,తాడెం రాములు, అన్నేబోయిన రాజు కడకంచి బాలరాజు, గంగరబోయిన బుచ్చమ్మ, బాశెట్టి శోభ పద్మ ,లక్ష్మి సుజాత ,హరి స్వర్ణ మల్లమ్మ హంసక్క తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరిపై ఆరోపణలు ఖండిస్తున్నా..!

## గోపాల్ నగర్ మాజీ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**

ఎవరికైనా ఆపగా ఉందంటే సహాయం అందించడం, విద్యార్థుల చదువుల కోసం సొంత భూమిని ఇచ్చిన దాన కర్ణుడు కొమ్మురి ప్రతాపరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోపాల్ నగర్ మాజీ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని, అన్నారు .గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన గాంధీభవన్లో కొందరు వ్యక్తులు స్వార్థపూరిత రాజకీయాల్లో భాగంగా కంప్లీట్ చేయడం వారి వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. తాను తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఎంతోమందిని ఆదుకున్న వ్యక్తి అని, అలాంటి వారిపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదు అని వారి ఆరోపణలు ఖండిస్తున్నట్లుగా తెలియజేశారు.

# గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ...

**మన సాక్షి గొంతుక**

**ఓదెల :**

ఓదెల మండలం కేంద్రంలో శుక్రవారం పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీ ని నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ,, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా వంశీని ప్రకటించిన సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకి అభినందనలు మరియు శుభాకాంక్షలు తలిపారు ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి. గాజుల శివశంకర్. గడ్డం బాన్ని. గట్టు సమ్మయ్య. అలుగువెల్లి రవీందర్. ఉప్పుల సదయ్య. పలకల కరుణాకర్ రెడ్డి. అలిగివేల్లి రవీందర్ రెడ్డి. అలిగి వెల్లి తిరుపతిరెడ్డి. ఉరుగొండ వెంకటి. ఉరుగొండ సదయ్య. తీర్థాల రాజారామ్. తదితరులు పాల్గొన్నారు.

# వుమెన్ అచీవర్స్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**మన సాక్షి గొంతుక / మంచిర్యాల జిల్లా:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వంచే వుమెన్ అచీవర్స్- 2024 అవార్డు అందుకున్న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎసిసి- 3 అంగన్ వాడీ టీచర్ ఎన్. పద్మను శుక్రవారం యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్లి అంజయ్య యాదవ్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్ కేంద్రం ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న టీచర్ పద్మకు ప్రభుత్వ పురస్కారం రావడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు పర్శ రాజన్న యాదవ్, నాయకులు బూస మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన అమడపురం రాజు గౌడ్

**మన సాక్షి గొంతుక : తెలంగాణ బ్యూరో**

హైదరాబాద్లో సీఎం రేవంత్రెడ్డిని కాంగ్రెస్ నాయకులు అమడ పురం రాజు గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన వంద రోజుల్లోనే వివిధ ప్రజావాణి ,ప్రజాదర్బార్ కార్యకలాపాలతో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పరిపాలన కొనసాగిస్తూ దూకుడు పెంచారని సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన సందర్భంగా కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రగతి సాధ్యమవుతుందని గత పాలకులు ఆర్థిక విధ్వంసం సృష్టించారని టిఆర్ఎస్ ప్రభుత్వ గత పరిపాలన విధానాన్ని విమర్శించారు. లోటు బడ్జెట్ ఉన్న కష్ట కాలంలో 6 గ్యారంటీలను విడతలవారీగా అమలు చేస్తూ తనదైన శైలిలో ప్రజా పరిపాలన సాగిస్తున్నారని అభినందించారు.

# ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**మన సాక్షిగొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం.**

బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు ఉప్పల్లోజు బ్రహ్మ చారి కి తెలుగు లిటరసీ లో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భం లో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మా చారి, ఎంపీటీసీనల్లగొని పుష్ప బాలకిషన్ బచ్చన్నపేట టౌన్ ఉపాధ్యక్షులు కవ్వం రాజు రెడ్డి, గంధమల్ల కిష్టయ్య, లక్కరసు వెంకటేశం, కోశాధికారి మిన్నలపురం సిద్దులు, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనువాసు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి. యుసుబ్, కిసాన్ సెల్ టౌన్ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరెడ్డి, వలబోజు భాస్కర చారి, సీనియర్ నాయకులూ దాచేపల్లి రాజయ్య, బావండ్లపల్లి అంజయ్య, గంధమల్ల జంపయ్య, మొహిన్ రెడ్డి, అవదూత శ్రీను, బల్లెపు యాదగిరి, పందిపల్లి నర్సి రెడ్డి, అట్ల నర్సిరెడ్డి, సూత్రమే రామకృష్ణ, లక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గోలి బుచ్చి రాజు, చిమ్ముల సుధాకర్ రెడ్డి, కూరాకుల రవి ఎద్దు నాగయ్య, బుర్ర బాలమణి, ఏనుగుల కనకయ్య, ఎండి యాకుబ్, కొంద్ర జార్జి, పెద్దటి యాదగిరి, పందిపల్లి యెల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్‌గా చిట్ల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

**మన సాక్షి గొంతుక ఓదెల :**
మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బుధవారం జరిగిన ఎన్నికల్లో ఓదెల మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ,, నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కొలిపాక నరసయ్య మరియు కొలిపాక శ్రీనివాస్ కు నా తోటి సహచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ముదిరాజ్ సంఘాల అభివృద్ధి కోసం తప్పకుండా నా వంతు నేను కృషి చేస్తానని వారికి ఎలాంటి సమస్య వచ్చిన వెన్నంటి ఉండి సమస్య పరిష్కరించే దిశకు తీసుకు వెళ్తానని ప్రతి సంఘ సభ్యులకు సహకరిస్తూ చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి విషయాన్ని జిల్లా స్థాయి అధ్యక్షుల వారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చిట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్. ఇరవేన రాజు. అంకం శివకుమార్. పిట్టల అంజయ్య. రేగుల తిరుపతి. మంద కొమురయ్య. కనుకుంట్ల సాయిలు. రాయిళ్ల రాజేశం. జక్కుల రాకేష్. రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

# జామియా మజీద్ కమిటి అధ్యక్షుడుగా ఎండి పాషా

ఎండి పాషా అధ్యక్షుడు

**మన సాక్షి గొంతుక/యాదాద్రి భువనగిరి జిల్లా**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో శుక్రవారం జామియా మజీద్ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు అనంతరం నూతన కమిటి ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా గా ఎండీ పాషా ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు ఉపాధ్యక్షుడు గా ఎండి బురానోద్దీన్,కార్యదర్శి గా ఎండి హాబీబ్, కోశాధికారి గా ఎండి యూసుబ్ ,జనరల్ సెక్రటరీ గా అబిద్, కార్యవర్గ సభ్యులు గా ఎండీ అన్వర్, ఎండి మహనాజ్, ఎండి అబీబ్, ఎండి ఉస్మాన్, ఎండి యూనుస్ లు ఎన్నికయ్యారు.

# బిఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనకు ప్రజలు చరమ గీతం పాడారు

- రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం
- రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం - జనగామ జిల్లా

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం అని రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ గెలుపు కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దేశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బిఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనకు ప్రజలు చరమ గీతం పాడారని,తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే రాష్ట్ర బడ్జెట్ మింగేసిందని,ఏడు నుండి ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు.గత ప్రభుత్వ పాలనలో గ్రామ పంచాయతీకి రావలసిన నిధులను గత పాలకులు రాకుండా ఆలస్యం చేశారని,తద్వారా కొంతమంది సర్పంచులు వారి ఆస్తులను అమ్ముకోవడం,మహిళా సర్పంచులు అయితే వారి పుస్తెలు కూడా తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడిందని,గ్రామ పంచాయతీలకు రావలసిన అన్ని నిధులను విడుదల చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని,వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులతో,కార్యకర్తలతో ఉత్సాహాన్ని నింపడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని గ్యారెంటీలను వివరిస్తూ ప్రజల్లో దూసుకుపోతమన్నారు.రానున్నా 10-15 రోజులలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జిల్లాలో కూడా మహిళా సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.రానున్న లోకల్ బాడీ ఎలక్షన్లోనూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ జనగామ జిల్లా అధ్యక్షుడు విజయమనోహర్,బుట్టెడ్డి రాజిరెడ్డి,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగ రావు,యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి,జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,వంగాల మల్లారెడ్డి,నిమ్మతి మహేందర్ రెడ్డి,ఆలేటి సిద్దిరాములు,బొట్ల నర్సింగరావు,చెంచారపు కరుణాకర్ రెడ్డి,జనగామ మండల ఇంఛార్జి లింగాల నర్సిరెడ్డి,బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నూకల బాల్ రెడ్డి,నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజబోయిన లక్ష్మీ నారాయణ,మాజీ మార్కెట్ ఛైర్మన్ మాసాపేట రవీందర్, మండల నాయకులు బక్క శ్రీనివాస్,దాసరి శేఖర్,గాజే అనిల్,గొలుసుల దుర్గేష్, మచ్చ ప్రవీణ్, పర్వతాలు,లింగాల వెంకట రామిరెడ్డి,తోటే నరేందర్, రఘు గౌడ్,జనగామ పట్టణ మైనార్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు మున్నిబేగం,బృంగి భాస్కర్,లింగాల ఘనపురం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత,మారబోయిన ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని హెల్త్ సబ్ సెంటర్

- అసంపూర్తిగా హెల్త్ సబ్ సెంటర్ పనులు
- ప్రజలకు తప్పని ఇబ్బందులు,పట్టించుకోని అధికారులు
- త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజల విన్నపం



పెంబర్తి లో అసంపూర్తిగా నిరుపయోగంగా ఉన్న హెల్త్ సబ్ సెంటర్ భవనం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ రూరల్:**
గత సంవత్సరం అధికారంలో ఉన్న బారాస ప్రభుత్వం ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా హెల్త్ సబ్ సెంటర్ లను ప్రారంబించింది.మండలం లోని పెంబర్తి గ్రామంలో నూతన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి స్థానిక ప్రజా ప్రతినిదులతో కలిసి శంఖుస్థాపన చేశారు.అయితే ఏడాది కావస్తున్నా నత్త నడకన హెల్త్ సబ్ సెంటర్‌ల పనులు జరగడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య సేవలకు దూరమవుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గతప్రభుత్వం హెల్త్ సబ్ సెంటర్ లను మంజూరు చేయగా ఒక్కో సబ్ సెంటర్ కు సుమారు 18 లక్షల రూపాయల వరకు నూతన భవనాలకు మంజూరు చేయగా మండలంలోని పెంబర్తి గ్రామంలో ఉన్న సబ్ సెంటర్ భూమి పూజ జరిగి సుమారు ఒక సంవత్సరం కావస్తున్నా కూడా నత్తనడకన పనులతో నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు సబ్ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆగాయా ....లేక బిల్లులు రాక కాంట్రాక్టర్ కావాలనే పనులు ఆపారా....అనే వివరాలు తెలియాల్సి వుంది.సబ్ సెంటర్ నిర్మాణ పనులు అసంపూర్తిగా జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు,స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సబ్ సెంటర్ ను సందర్శించి హెల్త్ సబ్ సెంటర్ భవన అసంపూర్తి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పెంబర్తి ప్రాంత ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు,స్థానిక ఎమ్మెల్యే,కాంట్రాక్టర్ ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.....

# జనగామ జిల్లాలో ఫుడ్ పాయిజన్ కలకలం

- నిర్వహణ లోపం వల్లే విద్యార్థినులు అస్వస్థత కు గురైనట్లు సమాచారం
- విద్యార్థినులను పరామర్శించిన పలువురు నాయకులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
జనగామ జిల్లాలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది.జనగామ జిల్లా పెంబర్తి లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/జూనియర్ కళాశాలలో (నర్మెట్ట)చదువుతున్న ఐదుగురు విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థత నెలకొంది.దీంతో విద్యార్థినులను హుటాహుటిన జనగామ మాతా శిశు ఆసుపత్రికి తరలించారు అధికారులు. ఐదుగురు విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయినట్లు వైద్యులు వెల్లడించారు.ప్రస్తుతం చికిత్స అందిస్తున్న వైద్యులు వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు.అబ్జర్వేషన్ లో ఉంచాలని వైద్యులు చెబుతున్నారు.హాస్టల్ సిబ్బంది నిర్వహణ లోపం వల్లే విద్యార్థినులు అస్వస్థత కు గురైనట్లు సమాచారం.కాగ ఈ సంఘటనపై కేసు నమోదు చేసు కున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా అస్వస్థత కు గురైన విద్యార్థినులను భువనగిరి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి డా.బూర నర్సయ్య గౌడ్,బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దషమంత్ రెడ్డి తో కలిసి పరామర్శించారు.ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు.

**చికిత్స పొందుతున్న హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.......**

జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నర్మెట్ట మండల కేంద్రానికి చెందిన రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో (పెంబర్తి గ్రామంలో కొనసాగుతున్న) ఐదుగురు బాలికలు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థత కు గురై యం.సి.హెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు,బిఆర్ఎస్ పార్టీ నర్మెట మండల అధ్యక్షుడు చింతకింది సురేష్,నర్మెట మండల ఎంపిపి తేజావద్ గోవర్ధన్ నాయక్,బిఆర్ఎస్వి జిల్లా నాయకులు గడ్డపురం శశిరత్ పరామర్శించి పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు మరియు కొబ్బరి నీళ్ళు అందించడం జరిగింది.

TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక

## ఓటు అనేది హక్కు మాత్రమే కాదు అది ప్రతి ఒక్కరి బాధ్యత

- ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
18 ఏళ్లు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అన్నారు.శుక్రవారం నాడు జిల్లాలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కాలేజీలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు బూత్ లెవెల్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకే ఈ స్వీప్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఓటు అనేది హక్కు మాత్రమే కాదు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఓటు చాలా విలువైందని,ఓటు వేయకపోతే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతాం అని చెప్పారు.బీఎల్వోలు తప్పనిసరిగా ఈ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని,ఓటింగ్ శాతాన్ని పెంచాలని వారికి సూచించారు.ఓటు ప్రాముఖ్యతను వివరించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.మరణించిన ఓట్లు,డబుల్ ఓట్లను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి ఒక్కరూ కనీసం 20 మందికి ఓటు గురించి అవగాహన కల్పించాలని, అప్పుడే వంద శాతం పోలింగ్ కు అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్,ఆర్డీఓసంబంధిత అధికారులు,బీఎల్వోలు,ఓటర్లు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు.అంతకుముందు సంబంధిత అధికారులు, రెవెన్యూ,మునిసిపల్ సిబ్బంది,బీఎల్వోలు,ఆశాలు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 098- జనగామ సహాయ రిటర్నింగ్ అధికారి అండ్ ఆర్డీఓ కొమురయ్య,డీఏఓ వినోద్ కుమార్,డీఈవో రాము,మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిటి జగన్, తహసిల్దార్ వెంకన్న,బీఎల్వోలు, ఓటర్లు, సంబంధిత సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**మన సాక్షి గొంతుక /సుల్తానాబాద్**
సుల్తానాబాద్ మండల్ మంచరామి గ్రామానికి చెందిన భూత్కూరి. శ్రీనివాస్ ,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు పెద్దపల్లి బ్రాంచ్ లో లో 3,000,00 పాలసీ సంవత్సరానికి 21,803 రూపాయలను 2 సంవత్సరాలు కట్టి అనారోగ్యం కారణంగా మరణించారు. అతనికి శ్రీరామ్ లైఫ్ లో పాలసీ ఉండడం ద్వారా నామినీ ఐనా సుమలత కు భవిష్యత్తు లో కట్టవలసిన కిస్తీలను పూర్తిగా మాఫీ చేస్తూ 4,12,500 రూపాయలను నామికి అందజేశారు.ఈ కార్యక్రమం లో కంపెనీ ఏజీఎం సురేష్ డిఎం సతీష్ , పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ వెంకట్ రాజాం , జమ్మికుంట మేనేజర్ సతీష్, డీవో మిత్రులు, ఏజెంట్ మిత్రులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట పీఓడబ్ల్యూ నేతల ధర్నా

**మన సాక్షి గొంతుక మార్చి22/చెన్నూర్**
చెన్నూర్ పట్టణ కేద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట శుక్రవారం పీఓడబ్ల్యూ (మహిళా సంఘం) నేతలు బిందలతో ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు మద్దెల భవని మాట్లాడుతూ చెన్నూర్ మండల శివారులోని బాబురావుపెట్ లో 11 నెలలుగా భూ పోరాటం చేస్తున్న గుడిసే వాసులకు వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ వారికి ఇళ్ల పట్టాలు ఇవలన్నరు..

## గురుకుల విద్యార్థుల అస్వస్థతకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో(నర్మెట్ట)ఫుడ్ పాయిజన్ కు కారణమైన కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్.ఎఫ్.ఐ జనగామ అధ్వర్యంలో జిల్లా అదనపు కలక్టర్ కి మెమొరాండం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం బాధిత విద్యార్థుల దగ్గర వెళ్లి సమస్య తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ హాస్టల్ లో ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను గాలికి వదిలేసిందని,ఈ ఘటన పట్ల హాస్టల్ వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలని అన్నారు.మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు.ప్రభుత్వ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని మండిపడ్డారు.అనంతరం విద్యార్థులకు మంచి వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.అదే విధంగా హాస్పిటల్ లో ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ సిబ్బంది సరిగ్గా లేదని మండిపడ్డారు.ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ యజమాని లైసెన్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ పాల్గొన్నారు.

## గోపిశెట్టి హనీష్ పుట్టినరోజు సంధర్భంగా చిన్నారులకు అల్పాహారం వితరణ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
పట్టణానికి చెందిన గోపిశెట్టి హనీష్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు గోపిశెట్టి సరిత కిరణ్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న చిన్నారులకు అల్పాహారాన్ని అందించి ఘనంగా తమ కొడుకు జన్మదిన వేడుకలు జరిపించారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములై పుట్టినరోజు జరుపుకుంటున్న గోపిశెట్టి హనీష్ కు అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**మన సాక్షి గొంతుక/మాదుగుల మండలం**
మాదుగుల మండలం అప్పరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో శ్రీ సుదర్శన కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం మరియు భోజనశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి మాధవి రెడ్డి మరియు మాదుగుల మండలం గౌరవరం పద్మా రెడ్డి ఎంపీపీ ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా సుదర్శన కృష్ణ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరెడ్డి అరుణ, నామ్ రామ్ రెడ్డి , కంకణాల కొండల్ రెడ్డి గౌరవరం కొండల్ రెడ్డి మాజీ సర్పంచ్ యాదయ్య మహిల సత్యనారాయణ రెడ్డి కాసా జంగయ్య తోట వెంకటయ్య సుదర్శన్ రెడ్డి ఈశ్వర్ ఉడుతల చంద్రయ్య చంద్రయ్య మరికొందరు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు మిత్ర ఆగ్రో ఏజెన్సీ ఆకుతోటపల్లి చెట్టుపల్లి వాస్తవాలు చిక్కొండ అశోక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఏర్పాటు చేశారు.

## ఫుడ్ పాయిజన్ ఘటనకు కారకులపై చర్యలు తీసుకోవాలి

### ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
జనగామ కేంద్రంలో పెంబర్తి బైపాస్ లో ఉన్న బాలికల సోషల్వెల్ఫేర్ హాస్టల్ లో బాలికలు అస్వస్థతకి గురయ్యారని తెలుసుకొని హాస్టల్ కి మరియు మాతా శిశు హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థులు మరియు వారి తలిదండ్రులతో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని ధైర్యం చెప్పారు ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్,సభ్యులు.ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ ఈ ఘటనకు పూర్తి బాధ్యత సంబంధిత ప్రిన్సిపాల్ దే అని తెలిపారు.గురువారం రాత్రి విద్యార్థినిలు అస్వస్థతకి గురయ్యారని తెలిసి కూడా శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ప్రిన్సిపాల్ హాస్టల్ లో విద్యార్థులని కలవకపోవడం వారి విధుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.అదీ కాక హాస్పిటల్ చేరిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకముందే కావాలని పిల్లలని,అక్కడ ఉన్న టీచర్స్ ని మరియు విద్యార్థుల తల్లిదండ్రులని బెదిరించి తిరిగి హాస్టల్ రప్పించుకొని తన క్రూరత్వాన్ని చాటుకున్నారు అన్నారు.అప్పటికి డాక్టర్ చెబుతూనే ఉన్న ఎంత తొందరపడి వెళ్లిన మళ్ళీ అంతే తొందరగా హాస్పిటల్ కి వస్తారని తెలిపిన ఆమె విధ్యర్థుల పరిస్థితి కూడా ఆలోచించకుండా విద్యార్థినిల పట్ల వివక్ష ఎందుకు చూపారో తెలుపలన్నారు.ఆ హాస్టల్ ప్రిన్సిపాల్ మీద గతంలో ఎన్ని ఆరోపణలు వచ్చిన అధికారులు ఎవరు ఆమె మీద ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలుపాలన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ తక్షణమే స్పందించి అర్.సి.ఒ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ మరియు బాయ్స్ హాస్టల్ ప్రిన్సిపాల్ ల మీద తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి శిరీష రెడ్డి,నియోజకవర్గ అధ్యక్షులు అరవింద్,జనగామ టౌన్ అధ్యక్షులు కార్తీక్, మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్,లింగాల గన్పూర్ మండల అధ్యక్షులు ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల్లో బయల్పడిన వింత శిలలు



**మన సాక్షి గొంతుక/జగిత్యాల జిల్లా**
ఎండపల్లి: ఉపాధి హామీ పనుల్లో శిలలు బయటపడ్డాయి. వివరాల్లోకెళ్తే.. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు గురువారం ఎల్కలదేవి గుట్టకు కందకాలు తవ్వుతుండగా మొదటి రోజు చిత్ర విచిత్రమైన 20కి పైగా శిలలు , రెండవ రోజు త్రవ్వకాలలో బయట పడిన శిలలను శివ లింగం, హనుమంతుడు మొదలయిన దేవతా శిల్పాలుగా బావించి స్థానికులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. బయల్పడినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ జుంజుపెల్లి సురేష్ తెలిపారు. శివలింగం , స్తూపాకారం మరియు ఇతర అనేక రూపాల్లో ఉన్న ఈ శిలలకు ఉపాధిహామీ కూలీలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి ప్రాథమికంగా వీటిని గురించి కొంత సమాచారం అందించారు మట్టితో , మరియు పరిమాణంలో చిన్నవిగా ఉన్న శిలలతో కూడుకొని ఉండడం వల్ల పూర్వీకులు ఎల్కలా దేవి గుట్ట అని పేరు పెట్టారు.ఈ శిలలన్ని భౌగోళిక నిర్మాణంలో భాగంగా ఏర్పడినవే !

**ఇలా ఏర్పడటానికి కారణం:**
వాతావరణం మరియు కోతకు వివిధ రకాల శిలల నిరోధకత లేదా గ్రహణశీలతలో తేడాల వల్ల ఈ వైవిధ్యం ఏర్పడుతుంది. ఫలితంగా అసమాన ఉపరితలం ఏర్పడుతుంది, అవకలన వాతావరణం లేదా భేదాత్మక వాతావరణం వల్ల రాయిలో ఖనిజ రాశి , రాతి ఉపరితలం ప్రభావితమవుతుంది. ఈ ప్రక్రియ కోట్లు, లక్షల సంవత్సరాలుగా సాగుతుంది.భేదాత్మక వాతావరణం అన్ని వైపుల నుండి బహిర్గతమైన శిలపై ఒకేసారి దాడి చేస్తుంది మరియు శిల యొక్క మూలలు మరియు అంచుల వెంట శైథిల్యం చెందడం చాలా వేగంగా ఉంటుంది. శైథిల్యం చెందిన పదార్థం పడిపోయినప్పుడు, మూలలు గుండ్రంగా మారుతాయి మరియు చివరికి దీర్ఘవృత్తాకార లేదా గోళానికి తగ్గించబడుతుంది.ఎలుకలదేవి గుట్టకు ఉన్న శిలల్లో కొన్ని స్తూపా కారంలో ఉండడం వల్ల చూపరులను ఆకట్టుకుంటున్నాయి. త్రవ్వకాలు జరిపితే ఇలాంటివే మరిన్ని శిలలు బయటపడుతాయిపరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి ప్రాథమికంగా వీటిని గురించి కొంత సమాచారం అందించారు . భూ భౌతిక శాస్త్రవేత్తలు ఈ ప్రాంతాన్ని సందర్శించి మరింత ఖచ్చితమైన సమాచారం అందించాలని కోరారు.

## బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి...

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

భారత రాష్ట్ర సమితి
ముఖ్య కార్యకర్తల సమావేశము

**మన సాక్షి గొంతుక ఓదెల :**
ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ,, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలకు అందజేశామన్నారు ఇప్పుడు రాష్ట్రంలో పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు చెప్పి అవి నెరవేర్చలేక పోతున్నారన్నారు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఇది ప్రతి కార్యకర్తకు మంచి అవకాశం అని వారన్నారు అదేవిధంగా నేను పెద్దపల్లి నియోజకవర్గ వాస్తవుడనని నన్ను ప్రజలందరూ ఆదరించి గెలిపించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గంట రాములు యాదవ్ ఎంపీపీ కూనారపు రేణుక దేవి మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఆళ్ల రాజిరెడ్డి మండల వైస్ ఎంపీపీ జీల తిరుపతి బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు మ్యాడ గోని శ్రీకాంత్ గౌడ్ మాజీ ఎంపీపీ రామస్వామి తదితర గ్రామాల ఎంపిటిసిలు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక

# నాటకంగా 'ఆర్ఆర్ఆర్' సినిమా..

### జపాన్ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపిన రాజమౌళి

దర్శకధీరుడు రాజమౌళి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన నుంచి సినిమా వస్తుందంటే అది పక్కా బ్లాక్ బస్టరే అని సినీ ప్రియులు అంతా ఆశిస్తుంటారు. అయితే ఈయన తర్శకత్వంలో చివరిగా తెరకెక్కించిన చిత్రం ఆర్ఆర్ఆర్. యంగ్ టైగర్ ఎన్టీఆర్?, మెగాపవర్ స్టార్ రామ్?చరణ్‌లతో తెరకెక్కించిన ఈ సినిమా 2021లో విడుదల బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమాను ఇటీవలే జపాన్‌లో ప్రత్యేక స్క్రీనింగ్ వేశారు. ఇక స్క్రీనింగ్ కోసం రాజమౌళి కుటుంబం జపాన్ వెళ్లి అక్కడి ప్రజలతో కలిసి సినిమా చూసింది. ఇక ఈ కార్యక్రమం అనంతరం జపాన్‌లోనే పలు ప్రాంతాలు పర్యటన చేస్తుంది రాజమౌళి కుటుంబం. ఇదిలావుంటే ఆర్?ఆర్?ఆర్ సినిమా జపాన్‌లో అరుదైన ఘనతను దక్కించుకుంది. ఈ విషయాన్ని రాజమౌళి ఎక్స్ వేదికగా తెలుపుతూ..

110 ఏండ్ల చరిత్ర కలిగిన తకరాజుకా సంస్థ ఆర్?ఆర్?ఆర్ సినిమాను ఒక సంగీత నాటకంగా తీర్చిదిద్దడం మాకు గర్వంగా ఉంది. ఈ సినిమాను నాటకంగా స్వీకరించినందుకు జపనీస్ ప్రేక్షకులకు ధన్యవాదాలు. మీ స్పందన చూసి మేము ఉప్పొంగిపోతున్నాం. ఈ నాటకం ప్రదర్శించిన అమ్మాయిల ఉత్సాహం, ప్రతిభకి వాళ్ళని ఎంత పొగిడినా తక్కువే.. అరిగాటో గోజైమాసు (ధన్యవాదాలు) అంటూ రాజమౌళి రాసుకొచ్చారు.



# మత్తు మత్తుగా..

హాట్ బ్యూటీగా ఫేమస్ అయిన మెహరీన్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. చబ్బీ లుక్ నుంచి స్లిమ్ లుక్ లోకి మారేసరికి ఇమేజ్ పై ప్రభావం పడుతుందని భావించింది గానీ అలా జరగ లేదు. తాజాగా అమ్మడు ఆ రెండు లుక్ ల్ని బ్యాలెన్స్ చేస్తూ ఓ ఫోటోని మార్కెట్ లోకి వదిలింది. ఇదిగో ఇక్కడున్న ఫోటోని చూస్తే ఆ వ్యత్యాసం ఏంటి? అన్నది స్పష్టంగా అర్ధమవుతుంది. మెహరీన్ ఈ పిక్ లో మరీ చబ్బీ లుక్ లో కాకుండా...టూమచ్ గా సన్నగాను కూకుండా మీడియం లుక్ ని మెయింటెన్ చేసింది. చిట్టిపొట్టి దుస్తుల్లో మెహరీన్ ముస్తాబైన విధానం ఆకర్షిస్తుంది. నుదిటిన ముత్యాల పాపిడి బొట్టు.. జెడని సైతం అదే డిజైన్ తో ఎంతో అందంగా మలిచింది. డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ చేతికి ధరించిన గాజులు అంతే అందంగా కనిపిస్తున్నాయి చెవులకు పెట్టిన దిద్దులు ప్రతీది మెహరీన్ ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది.

# దేవరను లీక్ చేసేశారు

**గ్లోబల్ స్టార్** హీరో ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్నాడు .. త్రిపుల్ ఆర్ తర్వాత వస్తున్నా సినిమా కావడంతో ఈ సినిమాపై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి.. సినిమాను అక్టోబర్ లో విడుదల చేసేందుకు యూనిట్ ప్లాన్ చేస్తున్నారు..ఇదిలా ఉండగా తాజాగా ఈ సినిమా సెట్స్ నుంచి ఓ వీడియో లీక్ అయ్యింది.. అది ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.. ఎన్టీఆర్ దేవర సెట్స్ నుంచి కూడా ఓ వీడియో లీక్ అయ్యింది.. ప్రస్తుతం గోవాలో షూటింగ్ జరుగుతుంది. ఈ షూట్ లో జాన్వీతో ఓ సాంగ్, కొన్ని యాక్షన్ సీన్స్ తెరకెక్కినుంచనున్నారు.. గోవా సముద్రం దగ్గర షూటింగ్ జరుగుతుంటే ఎవరో దూరంగా ఉండి, వీడియో తీశారు.. ఆ వీడియోలో ఎన్టీఆర్ మాస్ లుక్‌లో నల్ల పంచె, చొక్కా, గుబురు గడ్డంతో కనిపిస్తున్నాడు.. సముద్రం దగ్గర నుంచి నడుచుకుంటూ వస్తున్నట్లు కనిపిస్తుంది.. ఈ వీడియో పై ఫ్యాన్స్ మండిపడుతున్నారు.. దేవర టీమ్ కు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.. ఈ సినిమా రెండు పార్టులు రాబోతుంది.. మొదటి పార్ట్ అక్టోబర్ 10న రిలీజ్ కానుంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన జాన్వీ కపూర్ నటిస్తుండగా సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించబోతున్నాడు..

# బోట్‌పై సుందరాంగి

హాట్ బ్యూటీ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. టాలీవుడ్‌లో ఈ భామ అదిరిపోయే క్రేజ్‌తో ఎంతగానో ఆకట్టుకుంటుంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మీనాక్షి చౌదరి ప్రస్తుతం హీరోయిన్‌గా వరుస అవకాశాలు అందుకుంటోంది.'ఇచట వాహనములు నిలుపరాదు'సినిమాతో టాలీవుడ్‌కి పరిచయం అయిన ఈ భామా ఆ తరువాత రవితేజ నటించిన 'ఖిలాడీ' మూవీలో హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఈ అమ్మడి లుక్స్ కి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. అందాలు ఆరబోస్తూ చెలరేగిపోయింది. కానీ ఆ చిత్రం డిజాస్టర్ కావడంతో మీనాక్షికి నిరాశ తప్పలేదు.. అలాంటి తరుణంలో అడివి శేష్ సరసన నటించిన హిట్ 2 మూవీ మంచి విజయం సాధించింది. మీనాక్షి గ్లామర్‌కి ఆమె తప్పకుండా స్టార్ హీరోయిన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఫ్యాన్స్ అంటున్నారు. అందుకు తగ్గట్లుగానే మీనాక్షి టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారుతోంది. అయితే చివరగా మీనాక్షి చౌదరి మహేష్ బాబు గుంటూరు కారం చిత్రంలో నటించింది. ఆ చిత్రం విజయం సాధించినా కూడా ఆ సినిమాలో మీనాక్షి చౌదరి పోషించిన పాత్ర ఆమె కెరీర్‌కి ఏ విధంగానూ ఉపయోగపడలేదు. ప్రస్తుతం ఈ భామ దుల్కర్ సల్మాన్ సరసన హీరోయిన్‌గా 'లక్కీ భాస్కర్' మూవీలో నటిస్తుంది.. ఈ సినిమాను వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్నాడు. ప్రస్తుతం మీనాక్షి చౌదరి థాయిలాండ్‌లో సమ్మర్ వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. థాయిలాండ్ దీవుల్లో మీనాక్షి బికినీలో మెరిసింది. బోట్ లో విహరిస్తూ ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం ఆ పిక్స్ సోషల్ మీడియాలో పంచుకుంది. నెటిజన్లు మీనాక్షి అందాలకు ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి గ్లామర్ పిక్స్ వైరల్ అవుతున్నాయి.

# కంటి చూపుతోనే కిల్లింగ్

**శ్రియా రెడ్డి..** ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు.. గతంలో కొన్ని సినిమాల్లో కనిపించింది.. అయితే ఆ సినిమాలు అంతగా ఫేమ్ ను అందివ్వలేక పోయాయి.. గత ఏడాదిలో రిలీజ్ అయిన సలార్ మాత్రం భారీ విజయాన్ని అందుకోవడంతో అమ్మడుకు క్రేజ్ తో పాటుగా ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా విపరీతంగా పెరిగిపోయింది.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు తాజాగా అదిరిపోయే లుక్ తో ఫోటోలను అభిమానులతో పంచుకుంది.. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. తమిళ నటిగా కోలీవుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.. వరుస ఆఫర్స్ తో దూసుకుపోతుంది.. తెలుగులో కూడా వరుస సినిమాలను లైన్ లో పెడుతుంది.. ప్రభాస్ తో నటించిన సలార్ సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ అయ్యింది.. ఇక ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకొనే ప్రయత్నం చేస్తుంది.. ఈ క్రమంలో అమ్మడు తన లేటెస్ట్ లుక్స్ తో నెట్టింట హంగామా చేస్తోంది. స్టన్నింగ్ గా మెరుస్తూ తన అభిమానులు, నెటిజన్లకు షాకిస్తోంది.. కస్సుమనే చూపులతో ఉన్న ఆ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.. ఇకపోతే పవన్ కళ్యాణ్ - సుజీత్ కాంబోలో వస్తున్న OG మూవీతో అలరించబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 27న విడుదల కానుంది..